జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

గురువారం 1 అక్టోబర్ 2026 పేజీలు : 8

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి
- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్‌లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు
- లేఔట్ దరఖాస్తులపై సంయుక్త తనిఖీ నివేదికలను అక్టోబర్ 15లోగా సమర్పించాలి
- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

5

# ఆర్టీసీ ఆగమాగం

## కొత్తగూడెం డిపో నుంచి హైదరాబాద్ సర్వీసుల ఎత్తివేత

**కొత్తగూడెం**

ఆర్టీసీలో నూతన సంస్కరణలు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రధాన రూట్లలో బస్సులు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం డిపోల నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన బస్సులు తిరోగమన దిశగా పయనిస్తున్నాయి. కొత్తగూడెం డిపో నుంచి సూపర్‌లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసులు దాదాపు 12 వరకు గతంలో ఉండేవి. ఈ సర్వీసులు ఇప్పుడు నిలిచిపోయాయి. మణుగూరు, భద్రాచలం డిపోల నుంచి సైతం హైదరాబాద్ సర్వీసులను గణనీయంగా తగ్గించారు. రిజర్వేషన్, ప్రయాణికుల రద్దీతో అసలు సీట్లు దొరకక హైదరాబాద్‌కి రాకపోకలు సాగించే ప్రయాణికులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం.

**ఆంధ్రా రూటుకు షెడ్యూల్**

జిల్లాలోని మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం డిపోల నుంచి ఆంధ్రావైపు షెడ్యూల్స్‌ని పెంచారు. ఒక్కో డిపోకి సగటున మూడు నుంచి నాలుగు షెడ్యూల్స్‌ని పెంచిన అధికారులు హైదరాబాద్ రూట్‌ను మాత్రం విస్మరిస్తున్నారు. మణుగూరు, భద్రాచలం డిపోల నుంచి అమలాపురం, భీమవరం, విశాఖపట్నం, శ్రీకాకుళం రూట్‌లలో సర్వీసులను పెంచారు.

జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం డిపోల నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన బస్సులు తిరోగమన దిశగా పయనిస్తున్నాయి.

కొత్తగూడెం డిపో నుంచి సూపర్‌లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసులు దాదాపు 12 వరకు గతంలో ఉండేవి.

మణుగూరు, భద్రాచలం డిపోల నుంచి సైతం హైదరాబాద్ సర్వీసులను గణనీయంగా తగ్గించారు




## ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

- అభ్యర్థిత్వం ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం
- కృతజ్ఞతలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

2



## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించాలి

- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.
- సిపిఎం ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మ దగ్ధం.



2

### వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి
- డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి
- 25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి
- ఫారం-18ను పట్టభద్రత ధృవీకరణ పత్రంతో సమర్పించి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- గతంలో 84 వేల మంది నమోదు కాగా, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను నమోదు చేయడమే లక్ష్యం
- పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

2



# వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్--ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ,ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం-6, 1,172 ఫారం-7 దరఖాస్తులు, 9,087 ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి .వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు,01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం-18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం:**

గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు జిల్లాలోని ప్రతి డిగ్రీ,ప్రొఫెషనల్,పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటర్ జాబితా నమోదు నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు. ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు,జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం,ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు,ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు,జి.సూర్యనారాయణ,బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ నుండి అధికారిక ప్రకటన వెలువడింది. అభ్యర్థిత్వం ప్రకటించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రివర్గ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుల ప్రతినిధిగా, పార్టీకి నిబద్ధత కలిగిన నేతగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆయన గెలుపు కోసం ఖమ్మం జిల్లాలోని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్ల నమోదులోనే గెలుపు పునాది ఉందని, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లా నాయకులు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్లాక్ మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత ,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని కోరారు. సర్వోత్తం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రేణులు అందరు ఎన్నికల ప్రచారంలోకి దిగాలని సూచించారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించాలి.

పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి



ప్రధాన ఎన్నికల కమిషనర్( సిఈసి) జ్ఞానేశ్వర్ కుమార్ ను ఆ పదవి నుండి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బిజెపి కనుసైగల్లో దేశ ఎన్నికల కమిషనర్ పనిచేస్తున్నారని, మోడీ. అమీషా ఏజెంట్గా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వ్యవహరిస్తున్నారని, దేశ ప్రజలను ఓటర్ల జాబితాలో చేర్పించాల్సిన ఎన్నికల కమిషనర్ అందుకు విరుద్ధంగా ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియకు పాల్పడ్డాడని ఆయన విమర్శించారు. ఓటర్ల పేర్లు తొలగింపునకు బాధ్యత వహిస్తున్న జ్ఞానేశ్వర్ కుమార్ ను ఆ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పై ప్రజల్లో విశ్వాసాన్ని కాపాడాల్సిన ఎన్నికల కమిషనర్ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల జాబితాను సవరణ పేరుతో అర్హులైన ఓటర్లను ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. సర్ ఫ్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా మినహాయించబడిన వారందరినీ చేర్చాలని ఎన్నికల కమిషనర్ల నియామకంపై 2023 చట్టాన్ని రద్దుచేసి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని డిమాండ్ చేశారు. అనంతరం పద్మా రెడ్డి భవనం నుండి మండల సెంటర్ వరకు కేంద్రం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో ప్రధాని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ జిట్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మానరావు, డివిజన్ కమిటీ సభ్యులు,యడవల్లి రమణారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కర్ణ బాబు, గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, వెంకటయ్య, జవాజి శీను, చిత్తూరు వెంకన్న ,ఎస్ కే బాబు, పడిశాల శేషయ్య వివిధ గ్రామాలకు చెందిన శాఖ కార్యదర్శి, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి న్యాయస్థానం మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది.

**కేసు వివరాలు**

ప్రేమ పేరుతో మైనర్ యువతిని వేధించిన ఖమ్మం నగరానికి చెందిన చెకూరి శ్రీకాంత్, 20 సం,, పై ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 82/2023, ఎస్ సీ.సీ.33/2023లో ఐపిసి సెక్షన్లు 354(ఎ), 354(డి) మరియు పోక్సో చట్టం -2012 సెక్షన్ 8 కింద నమోదైన కేసును విచారించిన మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు,ఖమ్మం న్యాయమూర్తి డా.పుల్లభట్ల పొగడ కృష్ణ అర్జున్ నిందితుడిని దోషిగా నిర్ధారించి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించారు.కేసు దర్యాప్తును ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. శ్రీకాంత్ నిర్వహించారు.ప్రభుత్వ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదనలు వినిపించారు.బాధితురాలికి న్యాయం జరిగేలా భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి సహకరించారు.కేసు కోర్టు లైజన్ బాధ్యతలను కె. శ్రీకాంత్,ఎస్ఐ నిర్వహించగా, హోంగార్డ్ ఆఫీసర్ ఎం. అయూబ్ (హోంగార్డ్) సహకరించారు.కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్,కోర్టు లైజన్ విధుల్లో సమర్థవంతంగా పనిచేసిన అధికారులను, సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఎస్.కె సర్దార్, ఎస్సై శ్రీ ఖమ్మం. డి . హైమావతి, సీపర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ జి . సైదులు హోంగార్డ్,కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్,ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సీసీ 21 ఇ . వెంకటేశ్వర్లు,సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి .రమేష్,వి .అప్పారావు,కె.విఆర్ కే రెడ్డి తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు

## మామిళ్లగూడెం అర్బన్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కేంద్రంలో జరుగుతున్న సాధారణ వ్యాక్సినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రంలోని ఓపీ,ల్యాబ్, వ్యాక్సినేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వైద్య సిబ్బందికి ఇమ్యునైజేషన్ షెడ్యూల్ టీకాల అనంతరం చాలా అరుదుగా తలెత్తే దుష్ప్రభావాల సమర్థవంతమైన నిర్వహణపై పలు కీలక సూచనలు చేస్తూ రీ-ఎడ్యుకేట్ చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గర్భిణుల సంరక్షణ కోసం ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ల శాతాన్ని మరింతగా పెంచాలని ఆదేశించారు.పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు మరియు నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపి, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మామిళ్లగూడెం యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ శ్రావ్య, సీహెచ్‌వో సంధ్యారాణి,నర్సింగ్ ఆఫీసర్ నాగమ్మ, ఫార్మసిస్ట్ పి.లక్ష్మి,అకౌంటెంట్ నాగాలక్ష్మి, ఏఎన్ఎంలు రాజేశ్వరి,హేమలత,దయామణినాగరాణి, చంద్రమణి, భవాని మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

### బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై సీపీఎం నిరసన ర్యాలీ




**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని, డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లిలోని పాత సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మొరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుత పరిణామాలు ఎన్నికల సంఘం నిర్ణయాలపై పలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల నుంచి వస్తున్న నేపథ్యంలో, ఆయన పదవిలో కొనసాగడం సరికాదని వారు అన్నారు. ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీల పట్ల సమాన దూరం పాటిస్తూ, స్వతంత్రంగా మరియు పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాల సవరణ, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి వ్యక్తమవుతున్న అభ్యంతరాలు, వివాదాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి. ఎన్నికల సంఘం స్వతంత్రతను పరిరక్షించాలి. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి" అంటూ సీపీఎం నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, పార్టీ నాయకులు రావుల రాజబాబు, శీలం కరుణ, చావా రమేష్, చప్పిడి భాస్కర్, ఎస్కే వలి, సైదా, ఎస్కే భాష, వెంకటేశ్వరరావు, జిలాని, రఫీ, నబీ పాల్గొన్నారు.

## మరణించిన ఆర్ఎంపి కుటుంబానికి గ్రామీణ వైద్యుల ఆర్థిక సహాయం.



**కారేపల్లి,సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు. మరణించిన ఆర్ఎంపి వైద్యుడు పుల్లారావు కుటుంబానికి గ్రామీణ వైద్యులు ఆర్థిక సాయం అందించారు. పెద్దమండవలో బుధవారం నిర్వహించిన సంస్మరణ సభలో పుల్లారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు గండమాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిలువేరు రమేష్ మాట్లాడుతూ పుల్లారావు మృతి బాధాకరమ న్నారు. గ్రామీణ వైద్యులు వి.వెంకటేశ్వర్లు, సతీష్, వేణు, లక్ష్మీనారాయణ, బాబురావు, రఫీ,ఉపేందర్,లక్ష్మణ్, రాజేష్,నరేష్, మోహన్‌రావు, మంగ్య, డి.రాజు,బి.రాజు, నాగచారి,సుమంత్, గిరిబాబు, బాబూలాల్,సర్దార్ నాగేందర్,కృష్ణ,కే.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో 46 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రముఖ హైరింగ్ సంస్థ ప్లేస్‌మీఇన్‌లో తమ కళాశాలకు చెందిన 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌కు ముఖ్య అతిథిగా హజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబడుతూ బెంగుళూరు, విశాఖపట్నంలలో శాఖలు కలిగి ఐ.టి.,జి.సి.సి.,ఫిన్‌టెక్, ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీలలో వివిధ ఉద్యోగ నియామకాలు చేపడుతున్న ప్లేస్‌మీఇన్ తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం, అందులో 46 మంది ఉద్యోగంలో ఎంపిక అవ్వడం గర్వించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. ఫుల్‌స్టాక్ డెవలపర్, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్,టాలెంట్ ఎక్విజిషన్ వంటి వివిధ ఉద్యోగాలకు ప్లేస్‌మీఇన్ ద్వారా తమ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కాలంలో 15 నుండి 20 వేల రూపాయలు అందుకుంటారని తదనంతరం వారి వారి పనితీరును బట్టి వార్షిక ఆదాయం నిర్ణయమవుతుందని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వంటి సంస్థలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న ప్లేస్‌మీఇన్ వంటి సంస్థ తమ కళాశాలను ఎంచుకోవడం తమ విద్యార్థులకు ఒక సదవకాశం అని కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఎం.బి.ఎ. విద్యార్థులకు అనుకూలంగా హెచ్.ఆర్.,టాలెంట్ అక్విజిషన్ ఉద్యోగాలలో ఎంపికైయ్యారని, బి.టెక్., విద్యార్థులకు గాను ఫుల్‌స్టాక్ డెవలపర్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లేస్‌మీఇన్ సంస్థ టాలెంట్ ఎక్విజిషన్ హెడ్ శ్రీరంగం సాయిలక్ష్మి, మేనేజర్ నితీష్ రెడ్డి,హెచ్.ఆర్.ఎగ్జిక్యూటివ్ లక్ష్మి సహస్రతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా యస్. సవిత, డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి.

**నమోదు లేకుంటే ప్రభుత్వ పథకాలకు అనర్హులు.**
**ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.**
**ఏడీఏ కరుణశ్రీ.**



కారేపల్లి, సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి : ప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ వ్యవసాయ పథకాలకు అర్హులు కారని వ్యవసాయ శాఖ వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ తెలిపారు.బుధవారం సింగరేణి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు,స్టాక్ రిజిస్టర్లు,విక్రయ వివరాలను పరిశీలించారు.ఎరువుల గోదాములను తనిఖీ చేసి రికార్డుల్లో చూపుతున్న నిల్వలకు, గోదాముల్లో ఉన్న నిల్వలకు సరిపోలుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.అలాగే పురుగుమందుల గడువు తేదీలు,వాటి నిల్వ,విక్రయాలకు సంబంధించిన వివరాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ కరుణశ్రీ మాట్లాడుతూ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రవేశపెట్టే వివిధ పథకాలు,ప్రయోజనాలను పొందేందుకు అర్హత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.అందువల్ల రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.మండలంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని నిబంధనల ప్రకారం యూరియాను పొందాలని సూచించారు.ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరాలకు అనుగుణంగా సరఫరా జరిగేలా వ్యవసాయ శాఖ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు.ఎరువుల వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు.నిర్ణీత ధర కంటే ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసినా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై విచారణ జరిపి,నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత దుకాణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులు,పురుగుమందుల విక్రయాల్లో దుకాణదారు లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని,స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో సింగరేణి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్‌కుమార్,ఏఈఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**కల్లూరు, సెప్టెంబర్ 30 : ప్రజా జ్యోతి** అంబేద్కర్ నగర్ చెందిన మేకల పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిమ్స్ లో కీమోథెరపీ చికిత్స పొందేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవతావాది డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ స్పందించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మానవతా దృక్పథంతో స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.9 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. మంజూరైన (ఎల్‌ఓసీ) ప్రతిని పుల్లయ్య పెద్ద కుమారుడు మేకల భాస్కరరావు కు అందజేశారు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో తొమ్మిది లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడంతో పుల్లయ్య కుటుంబానికి పోరాట లభించింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో పాటు సహకరించిన నాయకులకు పుల్లయ్య కుటుంబం తరపున మేకల భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## సీతంపేట గ్రామంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు



**చింతకాని సెప్టెంబర్ 30ప్రజాజ్యోతి** :మండలం సీతంపేట గ్రామంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆళ్ల నాగమణి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ మా గ్రామ ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ శ్రీమతి దినవల్లి కరుణశ్రీ గారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మీ గ్రామంలో బడిలో గాని దేవాలయాలలో గాని ప్రజలందరూ సమానమని ప్రజల మధ్య భేదాభిప్రాయాలు లేకుండా ఉండాలని కోరారు గ్రామాల్లో కుల దూషణలు, వివక్ష లేదా సామాజిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు అదేవిధంగా వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అందిస్తున్నటువంటి వివిధ పథకాల గురించి మరియు పౌర హక్కుల పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్ గారు ఆర్ఐ ఏకవీర, శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన షాంపూరి శ్రీనివాసరావుని ఘన సన్మానం



**మధిర ప్రజా జ్యోతి** రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసినటువంటి షాంపూరి శ్రీనివాసరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గా పదోన్నతి పొందిన సందర్భంగా రొంపిమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొల్లమందల శ్రీనివాసరావు, ఓబుల్ లక్ష్మారెడ్డి, ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి, శీలం వెంకట నరసింహారెడ్డి, తలపురెడ్డి నారాయణరెడ్డి, మేడా వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ నాగరాజు, దశరథ్, రామారావు, తిరుపతిరావు, నిర్మల ,జ్యోతి, లక్ష్మి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లమందల శ్రీనివాసరావు మాట్లాడుతూ షాంపూరి శ్రీనివాసరావు హెడ్ కానిస్టేబుల్ గా మంచి పేరు తెచ్చుకొనిలా అండ్ ఆర్డర్ ను చట్టపరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో మంచి అనుభవశాలి అని డ్యూటీ విషయంలో అందరూ మన్ననలు పొందారని పోలీస్ స్టేషన్ కి ఎవరు వచ్చినా స్నేహంగా భావంగా మెలిగేవారని పోలీస్ స్టేషన్ వచ్చిన బాధితులకు మంచి సన్మార్గంలో నడవాలని సలహాలు ఇచ్చేవారు. ఏ ఎస్ఐ గా పదోన్నతి పొందటం ఆనందం ఆనందించవలసిన విషయమని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో పొందాలని వారు కోరినారు.

# సమాజసేవే ఆయన ధ్యేయం

**మరోసారి మానవత్వం చాటుకున్న రావినూతల మాజీ సర్పంచ్ వజీర్**

**కలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 70 స్టీల్ గ్లాసుల పంపిణీ**

**విద్యార్థుల చిరునవ్వే ఆయన లక్ష్యం**

**సేవా దృక్పథానికి నిదర్శనం షేక్ వజీర్**

**విద్యార్థుల పట్ల ఆయనకు ప్రత్యేక శ్రద్ధ**

**వజీర్ లాంటి దాతలు ముందుకు రావాలి**

**మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య**



**బోనకల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** సమాజ సేవే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్న రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని కలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం 70 స్టీల్ గ్లాసులను బుధవారం విరాళంగా అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉదయం అల్పాహార సమయంలో రాగి జావ, పాలు తాగేందుకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ గ్లాసులను అందించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధతో చేసిన ఈ సహాయం పాఠశాల వర్గాల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామల పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు దాసరి సునీల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బలుగురి వెంకమ్మ, ఉపాధ్యాయులు సునీత, బ్రహ్మంసాహెబ్, శివనారాయణ, గంగాభవాని, ఆశా, సరోజిని, సిబ్బంది శేషమ్మ, సాహెబ్, వెంకటేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు ఎస్.కె. వజీర్ సేవలను కొనియాడుతూ ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

**సేవలే ఆయనకు గుర్తింపు ...**

గ్రామాభివృద్ధి, విద్య, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు తన వంతు సహకారం అందిస్తూ ఎస్.కె. వజీర్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అవసరం ఎక్కడ కనిపించినా స్పందిస్తూ పాఠశాలలు, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం సహాయహస్తం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. తాజాగా కలకోట పాఠశాలకు స్టీల్ గ్లాసుల విరాళం అందించడం కూడా అదే సేవా దృక్పథానికి నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, పదవి అనంతరం కూడా ప్రజా సేవను కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు, విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఆయనలాంటి దాతలు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మండల విద్యాశాఖ అధికారి గ్రామాల పుల్లయ్య అన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్ కు పలువురు అభినందించారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్,తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు,ఎన్ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ సమావేశం అనంతరం అనుమతులు మంజూరైనప్పటికీ కొంతమంది దరఖాస్తుదారులు ఆన్లైన్‌లో అనుమతులు మంజూరు కాలేదని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇకపై లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన,సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.ఇరిగేషన్,ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్,రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి అవసరమైన ఎన్ఓసీలు,నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.లేఔట్ కు అప్రోచ్ రోడ్డు,అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు.లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు,నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు.అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సంయుక్త పరిశీలన అవసరమైన లేఔట్లకు సంబంధించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను అక్టోబర్ 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్,ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత చలసాని

**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని, పర్యావరణాన్ని కాపాడాలని మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు అన్నారు. బుధవారం మదర్ తెరిసా కళాశాలలో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించే బాధ్యత తీసుకున్నారు. ఈ సందర్భంగా తన 76 సంవత్సరాలు పూర్తి పూర్తిచేసుకుని,77 సంవత్సరంలోకి వస్తున్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక మొక్క ను,నాటి సంరక్షిస్తున్నానని, అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజులు ,శుభకార్యాలకు మొక్కలు నాటి దాన్ని సంరక్షిస్తే నేటి పర్యావరణాన్ని కొంత కాపాడిన వాళ్ళం అవుతామని తెలియజేశారు. రాబోయే తరాలకు కచ్చితంగా పర్యావరణ బహుమతిగా అందించాలని,లేదంటే ఆక్సిజన్ కొరత ఏర్పడి, ఇబ్బంది పడతామని తెలియజేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం ను తీసుకోవాలి.

**ఐడీసీఎస్ సీడీపీవో యం.కవిత**




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం ను తీసుకోవాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీవో యం.కవిత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పోషక మాసోత్సవం ను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో తయారు చేసిన వివిధ వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. దీని వలన రక్తహీనత, పోషకాహార లోపం ను నివారించవచ్చునని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి చలపతిరావు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వైద్యాధికారులు ఆర్.శ్రావణకుమార్, గీత, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి, అంగన్వాటీ టీచర్లు, ఆయా లు తదితరులు పాల్గొన్నారు.

# సర్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** సర్ పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు మండల పార్టీ కార్యాలయంలో బుధవారంఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఓటు దొంగతనంగా చిత్రీకరించటం ప్రజలను తప్పు దోవ పట్టించడమే నన్నారు ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను గుర్తించడం మరణించిన వారి పేర్లు తొలగించడం అరతలేని నమోదు లను పరిశీలించటం వంటి చర్యలు ఎన్నికల జాబితా ను సరి చేయట మేనన్నారు చట్టబద్ధత అర్హత లేని వ్యక్తుల పేర్లు గుర్తించి తొలగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు ఓటరు జాబితా కచ్చితంగా ఉండాలని కోరడం ప్రతి రాజకీయ పార్టీల బాధ్యత అన్నారు ఓటమికి కారణాలు వ విశ్లేషించ కుండ ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థపై ఆరోపణలు చేయటం సరికాదన్నారు కాంగ్రెస్ పార్టీ తమ వైఖరి మార్చు కూని ప్రజాస్వామ్యం సంస్థల పట్ల బా ధ్యా తా య తంగ ఉండాలన్నారు ఈ సమావేశంలో మండల మైనార్టీ మోర్చా



రాష్ట్ర ఈసీ నెంబర్ షరీఫుద్దీన్ కార్యదర్శులు మల్లబోయిన గోవిందరావు బాజా రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ కొండా హర్షవర్ తుపాకుల సంజన సురేపల్లి అనసూయమ్మ మండల కార్యదర్శి ధారావత్ వీరు నాయక్ ఓబీసీ మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు ఎస్టీ మోర్చా మండల కార్యదర్శి మూడు రమేష్ మండల కార్యదర్శి ఏపూరి సత్యనారాయణ బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తమ్ముని పొట్టన పెట్టుకున్న అన్నకు జీవితకాల జైలు శిక్ష..



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన నాగరాములు అలియాస్ నాగరాజుకు తన తమ్ముడిని హత్య చేసిన కేసులో ఖమ్మం జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. గత 2022 జూన్ 09వ తేదీన తండ్రి ఆస్తి మరియు భూమి పంపకాల విషయంలో నాగరాములు తన సొంత తమ్ముడైన రెడ్డిబోయిన రామలింగంతో తీవ్ర వివాదానికి దిగాడు. ఈ గొడవ పెరగడంతో ఆగ్రహానికి లోనైన నాగరాములు, కర్రతో రామలింగంపై దారుణంగా దాడి చేసి కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటనపై మృతుడు రామలింగం భార్య సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జి. స్రవంతి కేసు నమోదు చేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. సతీష్ సమగ్ర విచారణ చేపట్టి, ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో కేసు విచారణ పూర్తయిన పిదప, ప్రాసిక్యూషన్ సమర్పించిన బలమైన ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన జిల్లా కోర్టు న్యాయమూర్తి, తమ్ముడిని హత్య చేసిన నేరం రుజువు కావడంతో నిందితుడైన రెడ్డిబోయి నాగరాములు అలియాస్ నాగరాజుకుజీవితకాల జైలు శిక్ష ఖరారు చేస్తూ ఈరోజు సంచలన తీర్పు వెలువరించారు. నేరస్థుడికి తగిన శిక్ష పడేలా సమర్థవంతంగా విచారణ జరిపి ఆధారాలు సమర్పించిన పోలీసు అధికారులను పలువురు అభినందించారు.

# సఫాయి మిత్రల ఆరోగ్యానికి ప్రత్యేక శిబిరం

ఆరోగ్యమే మహాభాగ్యం.. ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మరింత సేవ చేయగలం చైర్మన్ మోహన్ నాయక్

పారిశుద్ధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతకు వెన్నెముక వంటివారు: జి. సాయి కృష్ణ రెడ్డి

**కల్లూరు, సెప్టెంబర్ 30 : ప్రజా జ్యోతి** సీడీఎంఏ ఆదేశాల మేరకు "సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శివిర్" కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బంది కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి సూచనలు మరియు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వం మరియు మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతకు వెన్నెముక వంటివారని, వారు అందిస్తున్న సేవలు ప్రజల ఆరోగ్యం మరియు పట్టణ పరిశుభ్రతకు ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల కోసం పారిశుద్ధ్య సేవలు అందించే సఫాయి మిత్రులు తమ ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్య



పరీక్షలు చేయించుకోవాలని, వైద్య సిబ్బంది అందించే సూచనలు పాటించాలని కమిషనర్ కోరారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారికి అవసరమైన భద్రత, ఆరోగ్య పరిరక్షణ మరియు సంక్షేమ చర్యలకు మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది శానిటేషన్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్కినేని రఘు , జిల్లెల్ల స్వాతి, బీరెల్లి మాధవరావు గారు , దాసరి సుధారాణి , భుక్య రాంబాయ్, బానోత్ మారోని, కళ్యాణపు నవ్య , పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మీ , మహమ్మద్ ఇస్మాయిల్ , దార్ల చిన్నలక్ష్మి, యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల, పెడకంటి కృష్ణయ్య, ఖమ్మంపాటి రాధ , గుండ్ల పుల్లారావు, మున్సిపల్ అధికారులు మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది డా" విశ్వాస్, హెచ్ ఈ ఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎం విజయ్ కుమారి, భారతి, ఆశా వర్కర్లు, మున్సిపల్ అధికారులు మరియుమున్సిపల్ శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం



**కల్లూరు, సెప్టెంబర్ 30 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గోపాల దేవబోయినపల్లి-1, గోపాల దేవబోయినపల్లి-2, వచనాయక తండ అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషకాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపించాలని సూచించారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. రక్తహీనత నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి భోజనం ప్రతి పేద బిడ్డకు చేరేలా చూడాలని ప్రభుత్వం సూచిస్తోందన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిన్నారులను ప్రీ-స్కూల్‌కు పంపించి నాణ్యమైన విద్య అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, ఆదినారాయణ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి పుష్ప, రాధ, కృష్ణవేణి, ఆయాలు, తల్లులు, పిల్లలు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్లను సన్మానించిన ముచ్చర్ల సర్పంచ్ జాటుతూ జైయె లూసి

**కామేపల్లి ప్రజా జ్యోతి 30** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీ యందు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ వర్కర్లను గ్రామపంచాయతీ సర్పంచ్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల పంచాయతీ పరిధిలో ఉన్న మరుచెట్టు దగ్గరలో ఉన్న పైప్ లైన్లను రిపేర్ చేయడం జరిగింది వైఫ్ లోని నీళ్ల సప్లై ఆగిపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని రిపేరు చేపించడం



మరియు గ్రామ పంచాయతీల వర్కర్లకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సెక్రెటరీ ఈ అనురాధ ఉపసర్పంచ్ ఆరోమా హెల్త్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగానికి రమాదేవి సేవలు ఆదర్శనీయం

## ఉద్యోగ విరమణ సమావేశంలో కూసుమంచి ఎంఈవో వీరస్వామి





పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావడానికి విద్యార్థులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో అంకితభావంతో పనిచేసి నేటితో ఉద్యోగ విరమణ చేయుచున్న యద్దనపూడి లక్ష్మీ రమాదేవి సేవలు ఈనాటి ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శనీయం అని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి కొనియాడారు. బుధవారం ఉద్యోగ విరమణ చేయుచున్న వైఎల్ రమాదేవికి ఎంపీపీఎస్ నాయకన్ గూడెం నందు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉద్యోగ విరమణ కార్యక్రమం వేడుకగా జరిగింది. విద్యార్థులు కోలాటంతో రమాదేవి, సీతారాం సార్ దంపతు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ, ఉప సర్పంచ్ భీష్మాచారి, మాజీ ఎంపీటీసీ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొళ్ళపూడి వీరన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు నర్సయ్య, నాగేందర్, భారతి, సరిత, రజిత మొదలగు వారు పాల్గొన్నారు.

# విలేకరి ఇంటిపై దాడి యత్నం!

## వార్త రాశాడన్న ఆగ్రహంతో బెదిరింపులకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి): ముజాహిద్‌పురంలో పేకాట నిర్వహిస్తున్నారంటూ వార్త రాసిన విలేకరి ఇంటి వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తన ఇంటి వద్దకు కొందరు వ్యక్తులు వచ్చి బెదిరింపులకు పాల్పడటంతో పాటు దాడికి యత్నించారని విలేకరి గుజ్జ రామకృష్ణ తిరుమలాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముజాహిద్‌పురం గ్రామంలో పేకాట జరుగుతున్నట్లు రామకృష్ణ వార్త ప్రచురించారు. అనంతరం కొందరు వ్యక్తులు తన ఇంటి వద్దకు వచ్చి తనను బెదిరించారని, దాడికి యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో తన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారని తెలిపారు. తనపై దాడికి యత్నించారని పేర్కొంటూ పుల్లూరి నాగరాజు, పుల్లూరి వినయ్‌కుమార్, పుల్లూరి చరణ్‌కుమార్, చింత హరీష్, చింత నవీంద్రలపై ఆయన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన రెండో ఎస్ఐ విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చినట్లు ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు.



**విలేకరులకు రక్షణ కల్పించాలి**

వార్తా సేకరణ, ప్రచురణ విషయంలో విలేకరులను బెదిరించడం, వారి విధులకు ఆటంకం కలిగించడం సరికాదని ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. విలేకరులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ అవగాహన

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** పథకంపై మూడు రోజుల అవగాహన, దరఖాస్తుల నమోదు శిబిరాలు కామారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన, సౌకర్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో ఈ శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వినియోగదారులు శిబిరాల్లో దరఖాస్తులు నమోదు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు పథకానికి సంబంధించిన సమాచారం విస్తృతంగా చేరేలా పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో దండోరా, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా శిబిరాల వివరాలను తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను శిబిరాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశాలు: 1. కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, 2. ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, 3. బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్ ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ -- ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం మార్చి 2027 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## భరణిపాడులో పౌర హక్కుల అవగాహన సదస్సు




**వేంసూరు 30 ప్రజాజ్యోతి ఖమ్మం** జిల్లా వేంసూరు మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేంసూరు మండల తహసీల్దార్ మానికులరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో ముందుకు సాగాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన కులాలపై వివక్ష చూపడం సరికాదని, ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని తెలిపారు. పౌర హక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్సా ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, సొసైటీ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు, జీపీఓ రామదాసు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీటీచర్ జయకుమారి అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో డ్వాక్రా మహిళా సంఘం భవనానికి భూమిపూజ

**సర్పంచ్ మానేవ్వా గంగొండ చేతుల మీదుగా ప్రారంభం**

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మానేవ్వా గంగొండ భూమిపూజ చేసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు శాశ్వత భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, ఉప సర్పంచ్ అట్నూరి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును సర్పంచ్ మానేవ్వా గంగొండ, ఏఎంసీ చైర్మన్ బాలమణి బుధవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు





**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ప్రతినిధి లింగ చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి వెంకటాపురంలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను ఆదర్శంగా తీసుకునే ఉద్దేశంతో ఇక్కడి ప్లాంట్‌ను సందర్శించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కృషి, ప్రోత్సాహంతో పాటు వెంకటాపురం గ్రామ ప్రజల సహకారంతో ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. వెంకటాపురం సోలార్ ప్లాంట్ ప్రారంభం సమయంలో ఈ ప్రాజెక్టు గురించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేకంగా ప్రోత్సహించి, ప్రాజెక్టు అభివృద్ధికి సహకరించినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లిందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు తనను కూడా కమిటీలో నియమించి ప్లాంట్‌పై పూర్తి స్థాయిలో సర్వే చేయాలని సూచించినట్లు లింగ చంద్రశేఖర్ తెలిపారు. మల్లు భట్టి విక్రమార్క గారి ప్రోత్సాహంతో వెంకటాపురంలో మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఆయన తెలిపారు. ప్లాంట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తానని పేర్కొన్నారు. ప్లాంట్ ఏర్పాటులో ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలను ఏపీఎం హరి నారాయణ, ప్రాజెక్టు టెక్నీషియన్ ఆయనకు వివరించారు. విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ కూడా ఈ సోలార్ ప్లాంట్‌ను సందర్శించినట్లు లింగ చంద్రశేఖర్ తెలిపారు. వెంకటాపురంలో మల్లు భట్టి విక్రమార్క గారి కృషి, ప్రోత్సాహంతో ఏర్పాటైన ఈ సోలార్ ప్లాంట్ తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు టెక్నీషియన్ దిలీప్, ఎంపీడీవో శారద, ఏపీఎం హరి నారాయణ, గ్రిడ్ అధికారులు, సమైక్య ప్రతినిధులు విజయలక్ష్మి, జ్యోతి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు, వెన్నపూస కృష్ణారెడ్డి, జమలాపురం గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి, కర్నాటి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు దోమందల సామేలు, సామినేని రామారావు, వేముల వెంకటేశ్వరరావు, కోగంటి సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మండలం సబ్దల్‌పూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల అశోక్ మాట్లాడుతూ, సమాజంలో నిరంతరం ప్రజా క్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని అన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం వారికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు మెంబర్ బత్తుల సాయికుమార్, 5వ వార్డు నెంబర్ జక్కుల అనసూయ, జక్కుల గణేష్, చింతల రాజు, బత్తుల గణేష్, వినోద్, ప్రణయ్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపేట మండలంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 30**ఈరోజు గోకుల్ చౌరస్తా వద్ద ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు గారి ఆదేశానుసారం అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోకుల్ సాయిరాం యాదవ్ గారి అధ్యక్షతన సింధు హాస్పిటల్ అండ్ స్కిల్ జెన్ టెక్నాలజీ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎల్లారెడ్డి సీఐ గారు అదేవిధంగా లింగంపేట మండలం ఎమ్మార్వో గారు లింగంపేట మండల ఎస్సై గారు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 350 పైచిలుకు మంది పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ కామారెడ్డి జోన్ చైర్మన్ గుండెల్లి ప్రవీణ్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వంజరి ఎల్లమయ్య టీపీసీసీ సెక్రెటరీ రఫీ యుద్దీన్ ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లింగంపేట్ సర్పంచ్ కౌడ రవీందర్ మండల జనరల్ సెక్రెటరీ డాక్టర్ బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ ఇసి సెల్ అధ్యక్షులు ఎన్ రామలింగం సోషల్ మీడియా ఇంచార్జ్ చాకలి కుమార్ పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## పోడు భూముల సమస్య పరిష్కరించాలని వినతి

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ తండాలో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం తండాకు చెందిన సుమారు 50 గిరిజన కుటుంబాలు ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాము తిమ్మాపూర్ తండాలో సంవత్సరాలుగా సర్వే నంబర్ 18/1 లోని భూములను సాగు చేసుకుంటున్నామని, ఆ భూములు రెవెన్యూ మరియు అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని తెలిపారు.తమ భూముల విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి, అర్హత కలిగిన తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు త్వరితగతిన స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తండాకు చెందిన గిరిజన రైతులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**నస్రుల్లాబాద్ చౌరస్తా వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. బాన్సువాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గోసం గంధం లచ్చిరాం బుధవారం రాత్రి సైకిల్‌పై డి-765 జాతీయ రహదారి మీదుగా నస్రుల్లాబాద్ చౌరస్తా వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి బాన్సువాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సైకిల్‌పై ఉన్న లచ్చిరాం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం విషయం తెలుసుకున్న నస్రుల్లాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును పోలీసులు పరిశీలించారు.ఈ ఘటనపై నస్రుల్లాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.